విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 02, మే -2025 4 పేజీలు

నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైల్లో దోపిడి

విశాలాంధ్ర -బిట్రగుంట: కావలి బిట్రగుంటరైల్వేస్టేషన్ల మధ్యలోని శ్రీ వేంకటేశ్వరపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి తిరుపతి వైపు వెళ్లే నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైల్లో గుర్తు తెలియని దొంగలు దోపిడీకి పాల్పడినట్లు తెలిసింది.వెంకటేశ్వరపాలెంలో రైలు స్టాపింగ్ లేనప్పటికీ ముందు వెళ్లిన ఓ రైలు తరువాత క్లియరెన్స్ రాకపోవడంతో కాసేపు ఆగింది. రైలు ఆగిందే తడవుగా రైలులోని ఎస్ 3, ఎస్ 4 బోగీల లోకి ప్రవేశించిన దొంగలు మహిళల మెడలోని బంగారు గొలుసులు లాక్కొని ఊడాయించారు. ఇటీవల సమీపంలోని అల్లూరు రోడ్డు వద్ద జరిగిన రైలు దోపిడీ సంఘటన మరువకముందే, మరల రైలు దొంగతనం జరగడం పట్ల ప్రయాణికులు భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు.అయితేకావలి ప్రభుత్వ రైల్వే పోలీసులు సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు

త్వరలో దగదర్తి విమానాశ్రయం పనులు చేపడతాం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందని సీఎం తెలిపారు. మే డే సందర్భంగా నెల్లూరు జిల్లా నారంపేటతో పాటు మరో 10 చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులు ముఖ్యమంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆత్మకూరు మండ లం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్ టీజీ భరత్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బీదర్ మస్తానావు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఎస్పీ కృష్ణ కాంతులతో పాటు స్థానిక తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సీఎంకు వీడ్కోలు:ఆత్మకూరు పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు సాయంత్రం 5.15 గంటలకు ఆత్మకూరు బీసీ గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ నుంచి విజయవాడకు బయలుదేరారు.సీఎంకు వీడ్కోలు పలికిన వారిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు,ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ప్రజా పోరాటాలు ఉధృతం

మేడే ఉత్సవాల్లో సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామ అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మేడే స్ఫూర్తిగా కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామ అంకయ్య అన్నారు. నెల్లూరు నగరంలోని రేబాల వారి వీధి పప్పుల వీధి స్టోనస్పేట ప్రాంతాలలో చక్కరిక్షా కార్మి కులు ముఠా కార్మికులు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం వద్ద ఏఐటిసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగినటువంటి పలు కార్యక్రమాలలో అంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తమ అంకయ్య శంకర్ కిషోర్లు మాట్లాడుతూ కార్మికుల పనిప్రదేశాలలో ప్రపంచ కార్మికుల దీక్షా దినం మేడే సందర్భంగా పలుచోట్ల ఎర్రజెండా ఆవిష్కరణల కార్యక్రమాలు కార్మికులు,ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మరింత మెరుగుపరిచి కార్మికులకు సౌకర్యాలు పెంచాల్సింది పోయి వాటికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికుల జీవనస్థితిగతులు మరింత దిగజార్చే విధానాల అవలంబిస్తున్నారని అంకయ్య తెలిపారు. దేశ ప్రజలందరూ కార్మిక వర్గం కలిసి మే డే ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేక్కరిక్ష, ముఠా కార్మిక సంఘాల నాయకులు చెంగయ్య, రమణయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత గుజ్జుల ఎలమందారెడ్డి భవన్ నుంచి ప్రదర్శనగా స్టోనోస్ పేట పప్పుల వీధి రేపాల వారి వీధి ప్రాంతాలలో ప్రదర్శనలు నిర్వహిం చారు. పలు ప్రాంతాలలో ఏఐటియుసి పతాకాలను ఎగురవేశారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాల ఆహ్వాన, గోడ పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన ఆలయంలో ఈ నెల 8నుంచి 14వ తేదీ వరకు జరిగే శ్రీపెను శీలలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన, గోడ పత్రికలను గురువారం వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్నుతిరుపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుండ్లూరు సీతరామయ్య స్వామి, ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, ఫెస్టివల్ కమిటి సభ్యులు జనసేన వెంకటగిరి సీనియర్ జిల్లా నాయకులు తోట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కదనోత్సాహంతో ఘనంగా మేడే ఉత్సవాలు

సిపిఐ, ఏఐటీయూసి నేతృత్వంలో ఊరూ వాడా ఎర్రజెండాల రెపరెపలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సిపిఐ ఏఐటీయుసి ఆధ్వర్యంలో 139వ మేడే కార్యక్రమాన్ని స్థానిక సిపిఐ కార్యాలయంలో వద్ద సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.రామ రాజు మాట్లాడుతూ కార్మికులు ఈ సమాజానికి మూల స్తంభాలు వారి కృషితోనే ప్రగతి పథంలో నడుస్తున్నామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా 44 కార్మిక చట్టాలు ఉంటే నాలుగు కార్మిక లేబర్ కోడ్లగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం కార్మికులపైన నిరంకుశ ధోరణి వ్యవహరిస్తూ కార్మికులను అణగదొక్కడానికి వ్యతిరేకంగా పోరా డాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ముక్తకంఠంతో కార్మికులు కర్షకులు, రైతులు, విద్యార్థి యువజన మహిళలంతా సంయుక్తంగా పోరా టం చేసి మనకు అంబేద్కర్ రాజ్యాంగంలో రాసిన హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు.మహిళా సంఘం జిల్లా కన్వీనర్ కే వినోదమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాస్, నెల్లూరు నగర మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వనజ,సోఫియా, సుహానా, సాయిలత, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్, ఖాదర్ బాషా, మున్వర్, షాజహాన్, షబ్బీర్, నూరి, సుబ్బరాయుడు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నగరంలోని భక్త వత్సల నగర్ శాఖ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ సిపిఐ పథకాలని మేడే సందర్భంగా ఆవిష్కరించారు. ఏఐయూసీ పతాకాన్ని సుబ్బ రాయుడు,సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు ఆంజనేయులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో గిరిజన సంఘం నాయకులు బీసీ శేఖర్,విశాలాంధ్ర జిల్లావిలేకరి కే.దయా శంకర్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, పోలయ్య, శివ, చక్రవర్తి, శ్రీనివాసులు, రమణమ్మ, శోభ తది తరులు పాల్గొన్నారు. **మహిళా సంఘం ఆధ్వర్యంలో:** ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలోమూలపేటలో మూలపేట సిపిఐ శాఖ ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేకంగా ఏఐటీయూసీ పథకాన్ని మహిళా సంఘం జిల్లా

ఘనంగా మేడే ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

కన్వీనర్ కే వినోదమ్మ ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వనజ, సోఫియా, సాయి లత సుహానా, మహిళలు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో: నెల్లూరు నగరంలోని బిఎస్ ఎన్ఎల్ జిల్లా కార్యాలయం వద్ద, తిక్కన టెలిఫోన్ భవన్ వద్ద ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు మాట్లాడుతూ శ్రామిక ఉద్యమం బలం స్వరం లేని వారి కోసం పోరాడే సామర్థ్యంలో ఉందన్నారు. ఎన్.ఎఫ్. టి.ఇ,ఏ.ఐ. బిఎస్ఎన్ఎల్, పిడబ్ల్యూఏ ఆధ్వర్యంలో జరిగాయి. ఎన్.ఎఫ్.టి.ఇ, రాష్ట్ర ఉపా ధ్యక్షురాలు పి.సిరాణి జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్య క్రమంలో.ఎన్. ఎఫ్. టి.ఈ,జిల్లా కార్యదర్శి సందాని, నాగరాజు, ఇబ్రహీం, రంగయ్య,మోహన్ కృష్ణ, ఏఐబిఎస్ ఎన్. ఎల్ - పి. డబ్ల్యూ, ఏ,నాయకులు సూర్యనారాయణ, పీరా, చాంద్ సాహె బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే : సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రపంచంలోని వివిధ జాతులు, వివిధ మతాలు, వివిధ వర్గాలు కలిసి చేసుకునే పండుగ పర్వదినం ఒక మేడే మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. మే డే సందర్భంగా గురువారం ఆయన ముత్తుకూరు సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని, ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 139వ మే డే నేడు జరుపుకుంటున్నాం అన్నారు. 1886 ఏప్రిల్ నెలలో అమెరికాలోని చికాగో పట్నంలో కార్మికులు ఎనిమిది గంటల పని విధానం కోసం సమావేశం అయిన సందర్భంగా మా దేశ మిలిటరీ, పోలీసులు కార్మికులపై దాడి చేసి 8 మందిని కాల్చి చంపడం జరిగిందన్నారు. ఆనాడు ఆ కార్మికుల చిందించిన రక్తం కారణంగానే ప్రపంచం వ్యాప్తంగా కార్మికులందరు ఐక్యమై 8 గంటల పరివిధానాన్ని ఆయా దేశ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టు పరిధిలో అనేక పరిశ్రమలు ప్రాజెక్టులు ఉన్నాయని వాటిలో కూడా 8 గంటల పరిగదానం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలరని ఆయన సూచించారు. అలాగే భవనిర్మాణ కార్మికులకు కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటన్నిటిని కూడా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, సిపిఐమండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, కొమారి నందయ్య, మండల కమిటీ సభ్యులు బల్లెం ఆదిశేషయ్య, కాకి వెంకట శేషయ్య, బల్లెం సుబ్బారావు, వెంకట రమణయ్య, ముజీబ్ భాష, కోవూరు శ్రీనివాసులు, సంపత్, జెడ్డా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కలిశ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయం వద్ద విమాన శిఖర కలశం పున ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులచే అఖండ హెూమాలు కలిశం ప్రతిష్ట, మహా కుంభాభిషేకం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టారు. రామ నామ స్మరణ లతో ఆ ప్రాంతం మారుమోగింది. కార్యక్రమానికి పట్టణ నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణాన్ని ప్రజలు ఆనందంగా తిలకించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భారీగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరు శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, చక్కా కేశవరావు, డాక్టర్ తన్నీరు మల్లికార్జున తదితరులు పాల్గొని కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు. మోసంగి ప్రసాద్, హరి, బాలాజీ, రాజు వెంకటేశ్వర్లు, తారక, రామరాజు, విజయ్, మధుబాబు, నరేష్ కృష్ణంరాజు, శ్యాంప్రసాద్, చిన్నారావు, వేణు, ప్రసాద్, అయ్యప్ప, రమేష్, పోతురాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ, ఏఐటీయూసీ నేతృత్వంలో కందుకూరులో ఎర్ర జెండా రెపరెపలు

విశాలాంధ్ర-కందుకూరు: మే 1న మేడే సందర్భంగా కందుకూరు పట్టణంలోని అన్ని సెంటర్లలో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ), ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య జండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. అనంతరం రమణారెడ్డి పెట్రోల్ బంకు వద్ద ఉన్న చౌడారెడ్డి, రాఘవులు స్తూపం, కోటారెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న పెయింట్ వర్కర్స్ యూనియన్, గాంధీ బొమ్మ సెంటర్లో టైల్స్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద, నాంచారమ్మ కాలనీలో ఉన్న బొల్లోజుల మాలకొండయ్య స్తూపం వద్ద, ప్రశాంతి నగర్ కాలనీ వద్ద పలు ప్రదేశాలలో సిపిఐ, ఏఐటీయూసీ జండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 చట్టాలను మోడి ప్రభుత్వం నాలుగు చట్టాలుగా సవరించి కార్మికులను అణగదొక్కె ప్రయత్నాలను చేస్తుందని దానిని తిప్పి కొట్టాల్సిన అవసరం కార్మికులకు ఎంతైనా ఉందని దానికి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ మేడే కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో కందుకూరులో చేయటం ఎంతో ఆనందంగా ఉందని, కార్మికుల కోసం కర్షకుల కోసం ఎప్పుడు నిరంతరం పనిచేస్తూ వారి శ్రేయస్సుకోసం సీపీఐ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కె మురళి వై ఆనందమోహన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్కె హుస్సేన్, నత్త రామారావు, డి ఆదినారాయణ, ఎం లక్ష్మీనారాయణ, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, సిహెచ్ దుర్గా ప్రసాద్, బుద్ధిష్ట్ గాండ్ల హరి ప్రసాద్, లాయర్ ముప్పవరపు కిషోర్, చనమల రామారావు, మహిళా సంఘ అధ్యక్షుడు మండ శైలజ, ఓలేటి కల్పన, పెయింట్ వర్కర్స్ యూని యన్ నాయకులు జే రవి, బ్రహ్మయ్య, బిట్ర శీను, టైల్స్ యూనియన్ నాయకులు దార్ల సుబ్బారావు, చంద్ర, మున్సిపాలిటీ నాయకులు, కే రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మండ మహేంద్ర, బి మణికంత, నీలిశెట్టి నరసయ్య, మాణికల వెంకటేశ్వర్లు, హాస్పటల్ వర్కర్స్ యూనియన్ యనమల వెంకటరత్నం, మరియమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

బిట్రగుంటరైల్వేస్టేషన్లోరిజర్వేషన్ కౌంటర్ పునప్రారంభం

విశాలాంధ్ర-బిట్రగుంట: గత కొంతకాలంగాబిట్రగుంటరైల్వే స్టేషన్లో ఉన్నటికెట్ రిజర్వేషన్ కౌంటర్ నుఎత్తివేయడంతో చుట్టుపక్కల మండలాలలోని ప్రజలుతీవ్రఅసౌకర్యానికిగురి అయ్యారు. పలువురురైల్వే ఉద్యోగసంఘం నాయకులవిజ్ఞప్తిమేరకు దక్షిణ మధ్యరైల్వే ఉద్యోగుల సంఘ్ జోనల్ కార్యదర్శిడాక్టర్ మర్రి రాఘవయ్యరైల్వే ఉన్నతాధికారులకుచేసిన సిఫారసు మేరకు బిట్రగుంటలో తిరిగిరిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వేఉన్నతాధికారులు లేఖద్వారావెల్లడించారు. ఉన్నతాధికారులఆదేశాలమేరకు గురువారంఎట్టకేలకు బిట్రగుంటలో రిజర్వేషన్ కౌంటర్ తెరుచుకుంది.కౌంటర్ తిరిగి సాధించేందుకు కృషిచేసిన ఎంపీ వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్ రావు, కావలి శాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డి,స్థానికరైల్వే ఉద్యోగ సంఘంనాయకులు బిట్రగుంటరైల్వేఅభివృద్ధికమిటీ సభ్యులకు ఈప్రాంతప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెద్ద ఎత్తున పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే క్రమం తప్పకుండా పెన్షన్ లను పంపిణీ చేసి పేదవారికీ అండగా నిలుస్తుందని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు. గురువారం వలేటివారిపాలెం మండలంలోని పోకూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఎంపిడిఓ నరేంద్ర దేవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ నరేంద్ర దేవ్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని, పెన్షన్ తమకు ఎంతగానో ఆసరాగా ఉందని ఎంపిడిఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోగోలుమండలపరిషత్ పాలనాధికారిమృతి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలప్రజాపరిషత్ పాలనాధికారి రేవూరుగోవిందరావు అనారోగ్యకారణాలచేతగురువారం విజయవాడలో కన్నుమూశాడు. ఆయనపార్థివదేహాన్ని స్వగ్రామమైనఅల్లూరుకుతరలించి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లుకుటుంబ సభ్యులుతెలిపారు. ఆయన విధి నిర్వహణలో ఎక్కువ కాలంపాటు కావలి నియోజకవర్గంలో పని చేసినందున పలువురుప్రజా ప్రతినిధులు,ప్రభుత్వఅధి కారులతోసత్సంబంధాలుకలిగి ఉండడంతోపలువురుఆయన మృతిపట్లదిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.

ఎంపిడిఓ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో : లింగసముద్రం మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 5:00గంటల నుండే ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంను సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు ఈ సందర్భంగా లింగసముద్రం ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు మండలంలోని చినపవని గ్రామంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమం ను పర్యవేక్షించి సకాలంలో అన్ని గ్రామాలలో 5222 పెన్షన్ల ను 98% పంపిణీ జరిగే విధంగా పర్యవేక్షించినట్లు ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు తెలిపారు.

జి.అయ్యవారిపల్లెలో పిడుగుపాటు

విశాలాంధ్ర-ఉదయగిరి :మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగుపాటు చోటుచేసుకుంది. ఈ పిడుగు పాటు వల్ల మానవాళికి జంతుజాలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతేకాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. తెలుగు పట్టిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదెలు ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈరోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

కలువాయిలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైన కలువాయిలోని యుటిఎఫ్ కార్యాలయం నందు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు మండల అధ్యక్షుడు కే ఓబులేసు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి కార్మిక సంఘాలు అన్ని కూడా కలసివచ్చి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమం అంగన్వాడీ వర్కర్లు, ఆశలు, వివో ఏలు, సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు..

మేడే సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండల కేంద్రంలో జనసేన ఆధ్వర్యం లో మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బిపల్లి సురేష్ నాయుడు తెలిపారు.కార్మిక దినోత్సవం అంటే కార్మికులు యొక్క చెమట దేశానికి ఇంధనం లాంటిది ఎంతోమంది కార్మికులు పని దినాలలో మార్పుల కోసం పోరాడి ప్రాణాలను త్యాగం చేసి రక్తాన్ని చిందించి 12 గంటల పని దినాలని ఎనిమిది గంటలకు తీసుకురావడం ఆనాడు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి ,శ్రీను, పెడకాల కిషోర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

కిశోరి వికాసం వెసవి శిక్షాణ కార్యక్రమాల ప్రణాళిక-సిడిపిఓ సునంద

విశాలాంధ్ర-రాపూరు:మండల పరిషత్ సమావేశ గదిలో గురువారం రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునంద ఆదేశాలతో సూపర్ వైజర్ రాధిక అధ్వర్యంలో మండల అభివృద్ధి ఆధికారిణి భవాని అద్యక్షతన కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళికలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మే రెండో తారీ ఖున బాలికలను ఒకరినొకరు పరి చయం చేసుకోవడం, లక్ష్యాలు నిర్ధారించుకోవడం, మహిళా పోలీస్ మే 8వ తారీఖున ఋతుక్రమం, పరిశుభ్రత, లైంగిక విద్య ఏఎన్ఎం మే 8వ తారీఖున పునరు త్పత్తి ఆరోగ్యవ బాల్య వివాహం వలన కలిగే దుష్ప్రభావాలు వంటివాటిపై చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎం.భవాని తెలియజేశారు ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్లో విద్యపై అవగాహన కల్పించారు జిలాని భాష ఎంఈఓ 2 తర్వాత ఐసి డేస్ బి రాధిక ఐసిడిఎస్ సూ పర్వైజర్, ఎమ్మెస్ కేలు ఎంఎస్కేలు హెల్త్ ఏ నేమ్స్ అంగన్వాడి కార్యకర్తలు పొదుపులో డిపార్ట్మెంట్ నుంచి వివోఏలు సీసీలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సరోజినీ దేవి నర్సింగ్ కళాశాల బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపప్రజ్వలన

విశాలాంధ్ర-కందుకూరు:సరోజినీ దేవి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సర విద్యార్థుల దీపప్రజ్వలన కార్యక్రమం గురువారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్, ఆయన సతీమణి కె. ఇంద్రా దేవి, కళాశాల ప్రిన్సిపల్ డా. సి. హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వి. హరిబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని ఇది సేవా మూల్యాలపై ఆధారపడిన జీవిత విధానమన్నారు. నర్సింగ్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉత్తమ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.కె.ఇంద్రా దేవి మాట్లాడుతూ నేటి సమాజంలో కారుణ్యం చాలా కొరవడిందని, ప్రతి నర్సింగ్ విద్యార్థి ఇతరుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.నర్సింగ్ సేవల్లో అగ్రగామిగా నిలిచిన ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకొని, ఆమె నిబద్ధతను ప్రతీ విద్యార్థి అనుసరించాలన్నారు.ఆ తరువాత, డా.సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు ఆసుపత్రులలో కమర్షియల్ లాభాల కంటే ప్రజలకు అత్యవసర సమయంలో సేవలందించి వారి మనసులను గెలవాలని ప్రేరణనిచ్చారు. వారు సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపల్ మరియు నర్సింగ్ కళాశాల హెడ్ పి. జ్యోతి మాట్లాడుతూ, తమ సంస్థ విద్యార్థుల్లో , సహనం, సేవా ధృక్పథం వంటి విలువలను నూరిపోస్తుందని తెలిపారు. నర్సింగ్ వృత్తిని ఒక కళగా అభివర్ణిస్తూ, ఇది శ్రద్ధ, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వృత్తి అని వివరించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు డా. కె. విజయ శ్రీనివాస్ దంపతులను ఘనంగా సత్కరించారు.అంతేకాక, నర్సింగ్ విద్యలో నేర్చుకుంటున్న విలువలు, సేవలు ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన కళా ప్రదర్శనకు ప్రశంసలు లభించాయి.ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ముఖ్య అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్టాఫ్, విద్యార్థులు తో ప్రకాశం కళాశాల వివిధ డిపార్ట్మెంట్ల హెడ్స్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్రం

విశాలాంధ్ర-కావలి :కావలి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139 వ మే డే సందర్భంగా ఏపి మున్సిపల్ వర్క్స్ యూనియన్ ఏఐటియుసి ఆద్వర్యంలో గురువారం కావలి పట్టణ సిపిఐ కార్యాలయం నుండి భారీ ర్యాలీ ప్రదర్శన తో మున్సిపల్ వద్దకు చెరుకొని అనంతరం జెండా ఆవిష్కరణ చేసిన ఏఐటియుసి జిల్లా జాయింట్ సెక్రటరీ రాజగోపాల్ ఈ సందర్భంగా రాజగోపాల్ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య మాట్లాడుతూ 1886లో పని గంటల తగ్గింపుకై వీరోచిత పోరాటంలో తుపాకి తూటాలకు బలైన చికాగో అమరల రక్తంలో నుంచి ముంచి ఎత్తిన జెండ అని అన్నారు. అనాడు బ్రిటిష్ తొల్ల దొరలను ఎదిరించి పోరాడి ప్రాణ తర్పణ చేసి సాదించుకున్న చట్టాలు హక్కులు నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారన్నారు.పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని 44 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని అరోపించారు. స్కీమ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికులు పోరాడి సాదించుకున్న 8 గంటల పని విదానానికి స్వస్తిపలికి తిరిగి 12 గంటల పని విదానం తీసుకోచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుతహతహలాడుతున్నాయని అరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా కార్మిక కర్షక ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాటనికి సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమనికి మున్సిపల్ వర్క్స్ య్యునియన్ అద్యక్ష కార్యదర్శి తన్నీరు వేంకటేశ్ అదినారయణ ఏఐటియూసీ కావలి కార్యదర్శి వై రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు వై ప్రభావతి తన్నీరు పద్మవతి తదితరులు పాల్గొన్నారు

మేడే సందర్భంగా కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు:మే 1 వ తేది జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రాపూరు మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జన సేన పార్టీ తరపున మండల జన సేన వీర మహిళా అధ్యక్షురాలు కొండపు రం కస్తూరి పారిశుద్ధ్య కార్మికులైన మహిళలకు చీరలు పంపిణీ చేసి. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాపూరు ఎంపీడీవో. భవాని, పంచాయతీ సెక్రెటరీ కవిత,సచివాలయం వీఆర్వో సందీప్, రా పూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,భూపతి జయరా మయ్య,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కలువాయిలో పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో వివిధ రకాల పింఛన్లకు సంబంధించి 6280 ఉండగా గురువారం ఒక్క రోజే 5719 పింఛన్ల పంపిణీ జరిగినట్లు ఇన్చార్జి ఎంపీడీవో యం. భవాని తెలిపారు.

కిశోరి వికాసం మండల స్థాయి సమావేశం-సిడిపిఓ విజయలక్ష్మి

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి అధ్వర్యంలో మండల అభివృద్ధి ఆధికారిణి జలజాక్షి అద్యక్షతన కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళికలు భాగంగా మే రెండవ తేది నుండిరాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా జరిగే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమము మే రెండో తారీకున బాలికలను ఒకరినొకరు పరిచయం చేసుకోవడం లక్ష్యాలు నిర్ధారించుకోవడం, కిషోర్ బాలికల అవగాహన సదస్సు వారంలో మంగళవారం, శుక్రవారం ప్రతి గ్రామంలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు: సిహెచ్ రమణమ్మ ,పద్మజ, ఎమ్మెస్ కేలు, హెల్త్ ఏ నేమ్స్ పొదుపు డిపార్ట్మెంట్. నుంచి వివో ఏలు, సీసీలు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని వేంపాడు రామాపురం గ్రామాల్లో పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించి, ప్రత్యక్షంగా పలువురు వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేసిన వరికుంటపాడు ఎంపీడీవో వేణుగోపాలరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బుర్ర మధుసూదన్

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని చిన్నలాటరపి గ్రామంలో కూరపాటి కనకమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం బాగాలేక ఇంటికే పరిమితమైన మండలంలోని జానకంపేట వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చిత్తారి నాగయ్యను పరామర్శించారు. చిన్నలాటరాపి వైసీపీ నాయకులు చిత్తారి అంకయ్య,చల్లా విగ్నేష్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పారశాల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2025-26 ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ జరగనున్నాయని ప్రిన్సిపాల్ కె. క్రిస్టియాన జేమ్స్ పేర్కొన్నారు. మే నెల 1వ తేది నుంచి 20వ తేది వరకు 2025 26 విద్యా సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం ఖాళీలు 146 ఉన్నాయని, అందులో 3వత రగతికి 40 సీట్లు ఉండగా ఎస్ సి- - 05, ఎస్టీ - 32,బి సి-02,ఓ సి-01 ఈ కేటగిరీలలో ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు .మిగిలిన 106 సీట్లుల లో 4వ తరగతికి ఎస్టీ కేటగిరిలో - 26 సీట్లు, 5వ తరగతికి ఎస్టీ కేటగిరిలో -36, 6వ తరగతికి ఎస్టీ కేటగిరిలో -26 సీట్లు, 7వ తరగతికి ఎస్టీ కేటగిరిలో -09 సీట్లు, 8వ తరగతికి గస్టీ కేటగిరిలో -03 సీట్లు, 9వ తరగతికి ఎస్టి కేటగిరి - 06 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ గురుకుల పాఠశాలలో చేరాలనుకున్న వారు ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలకు మించరాదని, 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే ధరఖాస్తులన పంపవలెనని తెలియజేశారు. మరిన్ని వివరాలకు రావూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బృందాన్ని సంప్రదించాలని క్రిస్టియాన జేమ్స్ తెలియజేశారు.

కిశోరి వికాసంపై శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు: కిశోరి వికాసం పై సచివాలయ మహిళా సంరక్షకులకు, ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకు, వివోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగమణి మాట్లాడుతూ 11 నుండి 18 ఏళ్ల లోపు బాల, బాలికలకు లింగ వివక్షత, సంపూర్ణ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత పరిశుభ్రత లైంగిక వేధింపుల నుండి రక్షణ , బాల్య వివాహాలను అరికట్టుట, ఆత్మ రక్షణ, నైపుణ్యం ఉపాధి, వంటి 12 రకాల పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈనెల 2 నుండి జూన్ 10 వరకు వేసవిలో పై అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి హేమ సుందర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అమ్మనమ్మ, సుబ్బమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కిషోరి వికాసం అవగాహన

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైన కలువాయిలో మహిళా సమైఖ్య (పొదుపు) కార్యాలయంలో రాపూరు సిడిపిఓ సునంద ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమానికి సంబందించి అంగన్వాడీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య వంటి అంశాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, కలువాయి తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నిజమాల తిరుమల రావు, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్, మలిశెట్టి రమేష్ బాబు, సూపర్ వైజర్ కొండమ్మ, సచివాలయం మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికవర్గ పోరాటదీక్ష దినం వర్ధిల్లాలి

విశాలాంధ్ర-రాపూరు: ఐఎఫ్‌టియు ఆద్వర్యంలో సైదాపురంలోని ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయం నుండి కార్మికులు ఎర్ర జెండాలు చేత భూనీ ప్రపంచ కార్మి కులారా ఏకం కండీ కార్మిక వర్గ పో రాటాలు వర్థిల్లాలి అంటూ ప్రదర్శనగా బయలు దేరీ ఆసుపత్రి కూడలి వద్ద జెండా ఆవిష్కరణను చెంగల్ రావు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కె రమేష్ సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య పాల్గొన్నారు.

జెఎస్ రెడ్డి వర్ధంతిలో ఎమ్మెల్యే సోమిరెడ్డి, మాజీ ఎంపీ ఆదాల

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు పామాయిల్ ఫ్యాక్టరీ సమీపంలో గురువారం జెఎస్ రెడ్డి ప్రథమ వర్ధంతిని కుమారుడు భక్తవత్సల్ రెడ్డి రాధిక రెడ్డిలు నిర్వహించారు. ఈ వర్ధంతికు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ ఆదాల పాల్గొన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ జక్క వెంకయ్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు అదే విధంగా ఆయన కుమారుడు జె ఎస్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా తను ఎంతో ఆప్యాయంగా పలకరించే వారని అన్నారు. ఎప్పుడు మెసేజ్ పెట్టిన వెంటనే స్పందించేది నువ్వే అని చెప్పే వారని అన్నారు. నెల్లూరు నగరంలో క్యాన్సర్ హాస్పిటల్ చిల్డ్రన్స్ పార్క్ టౌన్ హాల్ ధారాదత్తం చేశారని వివరించారు. భక్తవత్సలు రెడ్డి రాధిక రెడ్డి ఆయన ఆశయాలు కొనసాగిస్తూ మనుబోలు హైవేపై స్వామి నారాయణ స్కూల్ కు 14 ఎకరాలు హాస్పిటల్ నిర్మాణానికి మూడు ఎకరాలు విరాళంగా సమర్పించడం గర్వకారణం అన్నారు. ఈరోజుల్లో పెద్ద మనసుతో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. జె ఎస్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వ క్తలు మాట్లాడుతూ జేఎస్ రెడ్డి సేవలు చిరస్మర నియమని అన్నారు. అంతకుముందు జె ఎస్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి చెన్నై బెంగళూరు, నుండి పారిశ్రామిక వేత్తలు రాజకీయ నాయకులతో పాటు మండల వ్యాప్తంగా పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

సబ్ జైలులో హైకోర్టు కోర్టు ఆదేశాలమేరకు న్యాయ విజ్ఞాన సదస్సు

48

విశాలాంధ్ర-కావలి :కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కావలి మండల లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా అక్కడ వున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచి గా మెలగాలి అని తెలిపారు.అలాగే కారాగారములో వున్న ఖైదీలు ఎవరైనా తక్కువ కులాల వారిని అవహేళన చేయడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం వంటి సంఘటనలు తలెత్త కూడదని ఇక్కడకు వచ్చిన ఖైదీలు అందరూ సమానమే అని ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి.యం.శోభగారు తెలిపారు.అదేవిధంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే ఉపాధి అవకాశాలు ఉపయోగించుకొని, సమాజంలో గౌరవంగా జీవితం గడిపాలని, నేర ప్రవృత్తి కి దూరంగా వుండాలి అన్నారు.

కొలతలు ప్రకారమే వేతనాలు :ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో :జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో కొలతలు ప్రకారమే వేతనాలు ఉంటాయని లింగ సముద్రం ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు అన్నారు. గురువారం లింగసముద్రం మండలంలోని అన్నెబోయిన పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పనిప్రదేశంలో పని చేస్తున్న కూళీల హాజరు పట్టికను పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును గురించి కూళీలను అడిగి తెలుసుకొని కూళీలకు తగు చూచనలు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 6 గంటలకు పనికి వచ్చి 10 గంటలకు పని ముగించుకొని పోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేచించిన కొలతలు ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్ణహించిన కూళి పొందాలన్నారు. ఉపాధిహామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. పనుల విషయంలో రాజీ పడవద్దని చూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని, పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతి కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్ రాఘవులు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి కేడేట్లు దేశ సేవలో తరించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్‌సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే సారథ్యంలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్‌సిసి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం సరస్వతి నగర్‌లోని అక్షర విద్యాలయంలో నిర్వహించారు.ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, నౌక నమూనా నిర్మాణం,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, గన్ ఫైరింగ్, డ్రిల్,బేసిక్ డ్రిల్, ఆరోగ్యం పరిశుభ్రత, పెరేడ్ ట్రైనింగ్, నేవల్ కమ్యూనికేషన్, నేవల్ ఓరియంటేషన్, ప్రకృతి వైపరీత్యాలు తదితర విషయాలపై శిక్షణ,వ్యక్తిత్వ వికాసం అంశంపై అతిధి ఉపన్యాసం ఏర్పాటు చేసి కేడేట్లకు అవగాహన కల్పించారు. క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ గణేష్ గొదం గవే మాట్లాడుతూ ఎన్‌సిసి కేడేట్లు బాల్యంనుంచే మంచి ఆరోగ్యపు అలవాట్లు, సజ్జనసాంగత్యం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ, కల్పించే తత్వం, జాతీయ భావం, దేశభక్తి, సేవాభావం సామాజిక దృక్పధం అలవరచు కొనేలా వారిని దేశ ఉత్తమ పౌరులుగా ఎదిగేలా కేడేట్లకు ఈ క్యాంపులో తగు శిక్షణనిచ్చి దేశ సేవలో తరించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు.అనంతరం నిర్వహించిన ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కేడేట్లు అత్యంత ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈశిక్షణా కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి, థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,పిఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

మే డే వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో, లత థియేటర్ వద్ద భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద టిఎన్‌టియుసి జెండాను, లత థియేటర్ వద్ద మే డే జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కార్మికులు బొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కార్మికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వివరించారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి మీరు కట్టిన ఇన్సూరెన్స్ ఆధారమవుతుందన్నారు. అన్ని వృత్తులలో భవన నిర్మాణ వృత్తి ఎంతో విలువైనదన్నారు. ఎంత ధనికుడైన నివసించాలంటే ఇల్లును కార్మికుడు కట్టివ్వాల్సిందేనన్నారు. అలాంటి కార్మికులందరికీ అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. నేను ఎమ్మెల్యేను అయినా కూడా మిమ్మల్ని అందరిని కాపు కాసుకునే ఒక కార్మికుడిని అని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొని, కష్టపడి పని చేసుకుంటూ అంచలంచెలగా ఎదిగి నేడు ఎమ్మెల్యేగా మీ అందరికీ సేవ చేసుకుంటున్నాను అన్నారు. కాబట్టి కార్మికుల కష్టం తెలుసునన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో తెలుసునన్నారు. కావలిలో కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, తటవర్తి వాసు, తిరివీధి ప్రసాద్, శానం హరి, పల్లపు మోహన్, ఆయా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, భవన నిర్మాణ నాయకులు కార్మికులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

సండే మార్కెట్లో ఎర్ర జెండా రెపరెపలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కార్మిక వర్గ దీక్షా దినం 139వ మే డే సందర్భంగా సండే మార్కెట్‌లో సండే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏఐఫ్టీయూ (న్యూ) జెండాను సండే మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎండి హాఫీజుద్దీన్ ఆవిష్కరించారు.జిల్లా నాయకులు మాట్లాడుతూ దేశంలో లాభాలు గడించి పెడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ బడా బుర్జువాలకు కట్టబెట్టారని విశాఖఉక్కు, నేలటూరి జెన్కో సంస్థలన కూడా ప్రైవేట్ పరంచేయాలన్న ప్రభుత్వ విధానాల ఫలితంగా వేలాదిమంది కార్మికులను రోడ్లపాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి. యానాదయ్యసండే మార్కెట్ పి శరవణన్, ఆర్ సెందిల్, నాగుస్వామి, హరి , మునుస్వామి, నాగేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మే డే

విశాలాంధ్ర-కావలి :పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మే డే అంతరార్థము , ప్రాధాన్యతలను గూర్చి వివరించారు. దేశ ప్రగతికి కార్మిక కర్షకులు రెండు రథచక్రాలని అన్నారు.ఈసందర్భాన్ని పురస్కరించుకుని మునిసిపల్ డి.ఇ సాయిరామ్ చేతుల మీదుగా 20 మంది మునిసిపల్ కార్మికులకు చేతి గ్లౌజులు,చెప్పులు,టవళ్ళు వితరణ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య తోబాటు సహాధ్యక్షుడు పూడితాకు రవికుమార్, కార్యదర్శి జలజనాభయ్య,ట్రెజరర్ యేపూరు వెంకయ్య, కార్యవర్గ సభ్యులు సుధాకర్, రహంతుల్లా ఖాన్,సచివాలయం అడ్మిన్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో " మే డే "

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణ రైతు బజార్ వద్ద పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్లాస్టిక్ కవర్లు వద్దు -గుడ్డ సంచులే ముద్దు అంటూ 1,000 గుడ్డ సంచులు ఉచితంగా పంచారు. ఈ కార్యక్రమం లో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, టైలర్స్ అసోసిషన్ అధ్యక్షులు ఎం.రమేష్, గౌరవసలహాదారులు పెంచలయ్య, కోశాధికారి పి. వేణు, ఆర్గనైజర్ షేక్. జమీర్, కమిటీ సభ్యులు శ్రీను, శ్రీహరి, గోపి, వెంకట్రావు, రమేష్, రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ జాతీయ పురస్కారానికి ఎంపికైన బీదా లక్ష్మీ నంద

విశాలాంధ్ర - దగదర్తి : రెడ్ క్రాస్ వాలంటీర్, విపత్తు నిర్వహణ శిక్షకుడు, రక్తదాన ప్రేరేపకుడు బీదా లక్ష్మీ నంద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. గత 12 సంవత్సరాలనుండి కావలి రెడ్ క్రాస్ వాలంటీర్ గా, విపత్తు నిర్వహణ రాష్ట్ర శిక్షకునిగా స్వచ్ఛందంగా సేవాలందిస్తున్న లక్ష్మీ నంద ప్రస్తుతం బోగోలు మండలం బిట్రగుంట గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. 2012 సంవత్సరంలో కావలి విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ క్రాస్ వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మనందకు రెడ్ క్రాస్ ఉద్యమంతో పరిచయం కలిగి, రెడ్ క్రాస్ వాలంటీర్ గా మారాడు. రెడ్ క్రాస్ పలు శిక్షణలు పొందిన లక్ష్మీ నంద, విపత్తు నిర్వహణ శిక్షకునిగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరువేల మందికి శిక్షణ ఇచ్చారు. దాదాపు 20 వేల మందిని రక్తదాతలుగా మార్చారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 7మందిని కాపాడి ముఖ్యమంత్రి ప్రశంసాపత్రం పొందడంతో పాటు, వివిధ సందర్భాలలో రోడ్డు ప్రమాద బాధితులను ప్రథమ చికిత్స ఇచ్చి, సకాలంలో ఆసుపత్రులకు చేర్చడం ద్వారా 13 మంది ప్రాణాలు కాపాడాడు. కావలి రెడ్ క్రాస్ బృంద నాయకుడిగా హుదూద్ (విశాఖపట్నం), తిల్లీ (శ్రీకాకుళం) తుఫానులు, చెన్నై, కేరళ వరద బాధితులకు కావలి, నెల్లూరు ప్రజలు అందించిన సహాయసామాగ్రిని పంపిణి చేశారు. గోదావరి, కృష్ణా పుష్కరాల సందర్భంగా యాత్రికులు, భక్తులకు సేవలు అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కేంద్ర కమిటీ యువ వాలంటీర్లను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఉత్తమ యువ వాలంటీర్ అవార్డును ఏర్పాటుచేసింది. 2023-24 సంవత్సరానికి గాను, లక్ష్మానంద ఆ పురస్కారానికి ఎంపికై ఆ అవార్డును అందుకొంటున్న మొదటి వ్యక్తిగా లక్ష్మీనంద నిలిచారు. ఈ అవార్డును ఈ నెల 13వ తేదిన న్యూఢిల్లీలో, రాష్ట్రపతి భవన్ లో జరిగే జాతీయ జనరల్ బాడీ సమావేశంలో జాతీయ రెడ్ క్రాస్ చైర్మన్, కేంద్ర ఆరోగ్యశాఖా మాత్యులు జయప్రకాశ్ నడ్డా బహుకరిస్తారు. అవార్డుకు ఎంపికైన బీదా లక్ష్మీ నంద ను కావలి ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ,రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, వైస్ చైర్మన్ జగన్మోహన్ రావు, కోశాధికారి పి రామచంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐఏయస్ అధికారి అశ్వనికుమార్ పరిడా మరియు కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్ ఇతర పాలకమండలి సభ్యులు అభినందించారు.